# కార్మికవర్గ పక్షపాతి సంగయ్య



వివరాలు 02లో..

# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )


హైదరాబాద్
బుధవారం
20-03-2024


వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## తెలంగాణ గవర్నర్‌గా

# రాధాకృష్ణన్

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి కార్యాలయం



కెరటం న్యూస్, న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 19:

**తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా** సీపీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి డాక్టర్ తమిళిసై సౌందర్‌రాజన్ చేసిన రాజీనామాను ఆమోదిం చారు. ఆమె స్థానంలో మరొకరిని నియమించే వరకూ తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించాలని జార్ఖండ్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కోరారు. ఈ మేరకు ఆయనకు బాధ్యతలు అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజ్‌భవన్ దర్బార్ హాల్‌లో బుధవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమంలో రాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చేపడతారు. వెరసి, తెలం గాణకు వరుసగా మూడోసారి కూడా తమిళనాడుకు చెందిన వ్యక్తే మిగతా 2లో..



- నా విడుదలకు ఆదేశాలు ఇవ్వండి..
- సుప్రీంకోర్టులో 537 పేజీలతో కవిత రిట్ పిటిషన్
- గత ఏడాది వేసిన పిటిషన్ ఉపసంహరణ
- తల్లిని, కుమారులను కలుసుకునేందుకు కవితకు ఢిల్లీ స్థానిక కోర్టు అనుమతి

# అరెస్ట్ అక్రమం

### సుప్రీంకోర్టులో విచారణ పెండింగ్‌లో ఉండగానే.. అక్రమ అరెస్ట్ రాజ్యాంగ విరుద్ధం: ఎమ్మెల్సీ కవిత

కెరటం న్యూస్, న్యూఢిల్లీ-మార్చి 19:

ఢిల్లీ మద్యం కేసుకు సంబంధించి తన అరెస్టు విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఏకపక్షంగా, నియంతృత్వంతో వ్యవహరించిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. సుప్రీంకోర్టులో తాను గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈడీ అధికారులు నిబంధలను ఉల్లంఘిస్తూ తనను అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఇలాంటి అనాగరిక, నిస్సహాయ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఈ మేరకు కవిత మంగళవారం సుప్రీంకోర్టులో 537 పేజీలతో కూడిన రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఢిల్లీ మద్యం కేసులో వందలకోట్ల మేర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న ఈడీ.. ఇప్పటి వరకు ఒక్క ఆధారాన్ని కూడా చూపలేకపోయిందని పిటిషన్‌లో కవిత గుర్తు చేశారు. తన అరెస్టు ఉత్తర్వుల్లో పేర్కొన్న కారణాలన్నీ పూర్తి అసత్యాలేనన్నారు. ట్రయల్ కోర్టుకు సమర్పించిన రిమాండ్ అప్లికేషన్ కూడా తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 141 ప్రకారం సుప్రీంకోర్టు జారీ చేసే ఉత్తర్వులను అధికారులంతా పాటించాల్సి ఉంటుందని, కానీ తన విషయంలో ఈడీ అధికారులు మిగతా 2లో..

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ రిఫరీగా

# వరికూటి మోహన్

కెరటం న్యూస్, ఖమ్మం-మార్చి 19 :

ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 45వ జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ రెఫ్రీగా ఖమ్మం జిల్లా మిగతా 2లో..






# సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామ్ వాయిదా..

కెరటం న్యూస్, న్యూఢిల్లీ:

సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామ్‌ను వాయిదా వేస్తున్నట్లు యూపీఎస్సీ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మే 26న నిర్వహించాల్సిన రాతపరీక్షను జూన్ 16వ తేదీకి వాయిదా వేసినట్లు తెలిపింది. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని యూపీఎస్సీ కోరింది. ఇండియన్ సివిల్ సర్వీసుల్లో 1,056 పోస్టుల భర్తీకి సివిల్ సర్వీస్ ఎగ్జామినేషన్ పరీక్షకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మార్చి రెండో వారం వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. తాజా నిర్ణయం ప్రకారం జూన్ 16న ప్రిలిమినరీ, మెయిన్స్ అక్టోబర్ 19 నుంచి నిర్వహించనున్నారు.



వివరాలు 02లో..

# ఎకరాకు రూ.10 వేలు

## లోక్‌సభ సంగ్రామం.. నేడే తొలిదశ

# ఎన్నికల నోటిఫికేషన్

కెరటం న్యూస్, న్యూఢిల్లీ:

సార్వత్రిక సమరం నేటి(బుధవారం, మార్చి 20) నుంచి ప్రారంభం కాబోతోంది. తొలి విడతలో భాగంగా 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజక వర్గాలకు నోటిఫికేషన్ వెలువడనుంది. నోటిఫికేషన్ వెలువడ్డ వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఈ నెల 27. 28న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ నెల 30వ తేదీలోగా ఉపసంహరణకు గడువు ఉంటుంది. మిగతా 2లో..




## 23న దేశవ్యాప్తంగా ‘ఎర్త్ అవర్’

- శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 వరకు విద్యుత్ దీపాలు ఆర్పేయాలి
- అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్



వివరాలు 02లో..



# కలుషిత నీటితో కాయగూరలా?

- అలాంటివి అమ్మకుండా చర్యలు చేపట్టండి..
- జీహెచ్ఎంసీ, ఇతర అధికారులకు హైకోర్టు ఆదేశం
- చెరువుల రక్షణకు కమిటీ ఇచ్చిన నివేదికపై విచారణ

కెరటం న్యూస్, హైదరాబాద్:

ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే కలుషిత నీటితో కాయగూరలు పండించడం, వాటి ని విక్రయించడంపై హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. పండించే వాళ్లు ఎవరైనా.. ఇది ఎంతమాత్రం సమర్థనీయం కాదని ఆక్షేపించింది. అలాంటి కాయగూరలు విక్రయించకుండా జీహెచ్ఎంసీ, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. అలాగే ఉమ్మడి మిగతా 2లో..

# 23న దేశవ్యాప్తంగా 'ఎర్త్ అవర్'

- శనివారం రాత్రి 8.30 నుంచి 9.30 వరకు రాష్ట్రంలో విద్యుత్ దీపాలు ఆర్పేయాలి
- అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్

కెరటం న్యూస్, హైదరాబాద్:

దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎర్త్ అవర్‌లో భాగంగా...ఈ నెల 23న రాత్రి 8.30 నుంచి 9.30 వరకు గంట పాటు విద్యుత్ దీపాలు ఆర్పేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్ కోరారు. సచివాలయంలో మంగళవారం ఆమె 'ఎర్త్ అవర్'పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎర్త్ అవర్ అనేది భూగోళం ఎదుర్కొంటున్న మూడు రకాల సంక్షోభాలను గుర్తించడానికని తెలి పారు. వాతావరణ మార్పులు, జీవ%--%వైవిధ్య నష్టం, పర్యా వరణ రక్షణకు... దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాల యాలు, ప్రభుత్వ సంస్థలతో పాటు ఎర్త్ అవర్ పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి 8.30%--%9.30 సమయంలో హైదరా బాద్‌లోని సెక్రటేరియట్, దుర్గం చెరువు, బీఆర్ అంబేడ్కర్, బుద్ధ విగ్రహాలు, గోల్కొండ కోట, చార్మినార్, రాష్ట్ర గ్రంథాలయం, రాష్ట్రంలోని ఇతర స్మారక చిహ్నాలన్నింటిలో లైట్లు ఆర్పాలని చెప్పారు.

# అరెస్టు అక్రమం

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు. మనీలాండరింగ్ చట్టం-2002లోని సెక్షన్ 19(1) ప్రకారం ఈడీ అధికారులు ఒక వ్యక్తిని అరెస్ట్ చేసే ముందు తమ వద్ద ఉన్న సాక్ష్యాధారాలను లిఖిత పూర్వకంగా నమోదు చేయాల్సి ఉందని, కానీ, దీనిని ఈడీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. వ్యక్తి స్వేచ్ఛను కట్టడి చేస్తూ మనీలాండరింగ్ చట్టం 2002కి మనీ/ఫైనాన్స్ బిల్లు ద్వారా సవరణ చేయడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. మనీలాండరింగ్ చట్టం సెక్షన్ 19ని మహిళపై ప్రయోగించడాన్ని చట్ట విరుద్ధంగా పరిగణించాలని కోర్టుకు కవిత విజ్ఞప్తి చేశారు. ఈ నెల 15వ తేదీన ఈడీ తనను అరెస్టు చేసిన మరుసటి రోజే ప్రత్యేక కోర్టు తనను రిమాండ్‌కు పంపిందని, ఇదంతా పూర్తి యాంత్రికంగా జరిగిందని, ఇలా అనుచితంగా రిమాండ్‌కి పంపడం ఆర్టికల్ 21, 22(1)(2) కింద రాజ్యాంగం కల్పించిన హక్కులను హరించడమేనని పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు దర్యాప్తు సంస్థల సమన్ల జారీపై గతంలో సుప్రీంకోర్టులో తాను వేసిన పిటిషన్‌పై విచారణ పెండింగులో ఉన్నందున.. విచారణ పూర్తయ్యేవరకూ సమన్లు ఇవ్వబోమని ఈడీ సుప్రీంకోర్టు ఎదుట హామీ ఇచ్చిందని, ఇప్పుడు ఆ హామీని ఉల్లంఘించిందని కవిత పేర్కొన్నారు. ఈ కారణాల నేపథ్యంలో తన విడుదలకు ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోర్టుకు కవిత విజ్ఞప్తి చేశారు. కాగా, సర్వోన్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే తనను అక్రమంగా అరెస్ట్ చేశారని, కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు భావించి, దర్యాప్తు సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కవిత సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అయితే.. ఆమె వేసిన పిటిషన్ అసంపూర్తిగా ఉందని సుప్రీంకోర్టు తెలిపింది. నిబంధనల మేరకు పిటిషన్ పూర్తి చేసి దాఖలు చేసిన తర్వాతే విచారిస్తామని స్పష్టం చేసింది. దీనితో కవిత తరపున న్యాయవాదులు మంగళవారం మరోసారి పిటిషన్ దాఖలు చేశారు.

**రిట్ పిటిషన్ ఉపసంహరణ**

గతంలో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కవిత వెనక్కి తీసుకున్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఈడీ తనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోకుండా చూడాలని, మహిళలను దర్యాప్తు కార్యాలయాలకు పిలవకుండా ఇంటివద్దనే విచారణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గత ఏడాది మార్చి 14న కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది. అయితే, ఈ కేసులో ఇప్పటికే కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని, కాబట్టి రిట్ పిటిషన్‌పై విచారణ అవసరం లేదని కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి మంగళవారం ధర్మాసనానికి తెలియజేశారు. తమ వ్యాజ్యాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేసులో చట్ట ప్రకారం ఉపశమనం పొందేందుకు తదుపరి చర్యలకు వెళ్తామన్నారు. దీంతో కవిత రిట్ పిటిషన్ ఉపసంహరణకు జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది.

**తల్లి, కుమారులను కలుసుకునేందుకు అనుమతి**

ఈడీ కస్టడీలో ఉన్న కవిత.. తన తల్లి శోభ, కుమారులు ఆదిత్య, ఆర్య, సోదరీమణులు అఖిల సౌమ్య, వినుత, సోదరుడు ప్రశాంత్‌ను కలుసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కుటుంబసభ్యులను కలుసుకునేందుకు కవితకు కోర్టు అనుమతి ఇచ్చింది. కవితను మంగళవారం ఆమె సోదరుడు కేటీఆర్, న్యాయవాది మోహిత్‌రావు కలిశారు. కేసుకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించినట్టు తెలిసింది. కవిత తల్లి శోభ బుధ, గురువారాల్లో ఢిల్లీకి రానున్నట్టు సమాచారం. కాగా, రోజురోజుకూ కవిత విచారణ సమయాన్ని ఈడీ పెంచుతోంది. మంగళవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, భోజన విరామం తర్వాత మధ్యాహ్నం 2 నుంచి 4.15 వరకు ప్రశ్నించినట్టు సమాచారం. ఆ తర్వాత కొద్దిసేపు టీ విరామం ఇచ్చి, మళ్లీ విచారణను ప్రారంభించినట్టు తెలిసింది. అందుకే, ప్రతిరోజూ 6 నుంచి 7 గంటల వరకు కుటుంబ సభ్యులు కలిసేందుకు అవకాశం ఇవ్వగా, మంగళవారం మాత్రం 7 తర్వాత అనుమతించారు.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ రిఫరీగా

# వరికూటి మోహన్

(మొదటి పేజీ తరువాయి..)




ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామానికి చెందిన వరికూటి మోహన్ జాతీయస్థాయిలో న్యాయ నిర్ణీతగా వ్యవహరించనున్నాడు. ఇట్టి విషయాన్ని హ్యాండ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ, తెలంగాణ స్టేట్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్, తెలంగాణ రాష్ట్ర రిఫరీ బోర్డ్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తెలియజేయడం జరిగింది. గత 20 సంవత్సరాలుగా పలుమార్లు జాతీయ స్థాయిలో రిఫరీగా జాతీయస్థాయి పోలీస్ క్రీడలలో న్యాయ నిర్ణేతగా వ్యవహరించి ఎన్నో ఉత్తమ అవార్డులు పొందినటువంటి వరికూటి మోహన్ ని ఖమ్మం జిల్లా సీనియర్ క్రీడాకారులు, అసోసియేషన్ సంఘాలు, పే బ్యాక్ సొసైటీ సభ్యులు జంగా లక్ష్మణరావు, కనకయ్య, జైపాల్, శ్రీనివాసరావు, జర్నలిస్టు వేణుగోపాలరావు, గ్రామపెద్దలు అభినందనలు తెలియజేశారు.

# కార్మికవర్గ పక్షపాతి మేకల సంగయ్య

- అయన ఆశయ సాధనకు నిరంతర కృషి
- వర్థంతి సభలో బాగం హేమంతరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్




తుదిశ్వాసవరకు కమ్యూనిస్టుగా జీవించిన మేకల సంగయ్య అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి కార్మికవర్గ పక్షపాతిగా నిలిచారని సిపిఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మారిన రాజకీయపరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీకి అంకితమై తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడన ప్రజా సమస్యల పరిష్కారం పట్ల కృషి చేశారన్నారు. సి.పి.ఐ సీనియర్ నాయకులు మేకల సంగయ్య 8వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ యుక్తవయస్సులో సాయుధపోరాటం వైపు ఆకర్షితుడైన సంగయ్య ఆతరువాత సి.పి.ఐ పక్షాన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. పార్టీ ఏ కార్యక్రమాన్ని అప్పగించిన విజయవంతంగా పూర్తి చేసిన సంగయ్య ఇల్లందు ప్రాంతంలో చారిత్రాత్మక భూపోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. జిల్లా కేంద్రంలో ఉండి పలుకార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేశారన్నారు. ఎ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన సంగయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంఘటిత, అసంఘటిత కార్మికుల పోరాటాలకు నాయకత్వం వహించి సంఘాల సంగయ్యగా పేరు తెచ్చుకున్నారని హేమంతరావు తెలిపారు. సి.పి.ఐ ఖమ్మం నగర కార్యదర్శిగా పనిచేసిన సంగయ్య పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు.

దేశంలో ఒక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయనిమతోన్మాదం దేశాన్ని భయపెడుతున్నాయన్నారు. మెజార్టీ మతంలో ఉన్మాదం రగిలితే ఇబ్బందికర పరిస్థితులుతలెత్తుతాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమం వైపు మరింత మందిని ఆకర్షించడంద్వారా ఉన్మాదాన్ని నిలువరించాలని హేమంతరావు పిలుపు నిచ్చారు. సంగయ్య ఆశయ సాధన కోసం పనిచేయడమే ఆయన కిచ్చే సరైన నివాళీ అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లాకార్యవర్గసభ్యులు జమ్ములజితేందర్రెడ్డి, ఎస్.కె. జానిమియా, శింగునర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సి. హెచ్. సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, మేకట శ్రీనివాసరావు వివిధ ప్రజాసంఘాల బాధ్యులు తాటినిర్మల, గాదె లక్ష్మినారాయణ, పగిడిపల్లి ఏసు, నానబాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, బోడా వీరన్న, ఎస్.కె. సైదా, శ్రావణ్, మందా వెంకటేశ్వరరావు, పోటు పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎకరాకు రూ.10వేలు

- పంటనష్టపరిహారంపై రాష్ట్ర ప్రభుత్వ సూత్రప్రాయ నిర్ణయం
- 50 వేల ఎకరాల్లో నష్టం... ఇంకా నష్టం అంచనా వేస్తున్న అధికారులు
- ఎన్నికల కమిషన్ అనుమతితో పరిహారం ప్రకటించే అవకాశం

కెరటం న్యూస్, హైదరాబాద్:

అకాల వర్షాలు, వడగళ్ల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఎకరాకు రూ.10 వేలు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పంటనష్టం అంచనా వేయాలని వ్యవసాయశాఖను ఆదేశించింది. వచ్చే రెండుమూడు రోజులు కూడా వర్షాలు పడే అవకాశమున్న నేపథ్యంలో అప్పటివరకు జరిగే మొత్తం నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం ఇస్తామ ని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గతేడాది ఒకసారి తీవ్రమైన వర్షాలతో పంటలకు నష్టం జరిగినప్పుడు ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇచ్చిన సంగతి తెలిసిందే. అదే తరహాలో ఇప్పుడు కూడా పరిహారం ఇచ్చే అవకాశముందని అధికారులు తెలిపారు. అయితే ఎన్నికల కోడ్ ఉన్నందున ఈసీ అనుమతి తీసుకొని పరిహారం ప్రకటించొచ్చని అంటున్నారు.

**50 వేల ఎకరాల్లో పంటల నష్టం..**

అకాల వర్షాలు, వడగళ్లు, ఈదురుగాలులకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. వరి, మొక్కజొన్న, జొన్న, పొగా కు, వేరుశనగ, మిర్చి, కూరగాయలు, బొప్పాయి, ఉల్లి పంటలు దెబ్బతిన్నాయి. వరి పొలాలకు నీరు లేక ఎండిపోయి దెబ్బతినటంతోపాటు ఈ వర్షాల వల్ల ఉన్న కాస్త ధాన్యం రాలిపోయింది.

నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల, సంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయశాఖ నిర్ధారించింది. మిగిలిన జిల్లాల్లోనూ పంటలకు ఏమైనా నష్టం జరిగిందా లేదా అన్న వివరాలు పంపించాలని జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించింది.

ఎక్కడికక్కడ పంట న ష్టం అంచనాలు వేయడంపై దృష్టి సారించినట్టు అధికారులు తెలిపారు. అయితే తీవ్రమైన ఎండల వల్ల ఇటీవల పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నా యి. వాటి విషయంలో మాత్రం తాము నష్టాలను అంచనా వేయడం లేదని అధికారులు తెలిపారు.

# లోక్‌సభ సంగ్రామం..

# నేడే తొలిదశ నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

ఏప్రిల్ 19వ తేదీన ఈ నియోజకవర్గాల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికలు జరగనున్న వాటిలో తమిళనాడులోని 39, రాజస్థాన్‌లోని 12, ఉత్తర్‌ప్రదేశ్‌లోని 8, మధ్యప్రదేశ్‌లోని 6, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అస్సాంలలోని ఐదేసి, బిహార్‌లోని 4, పశ్చిమ బెంగాల్‌లోని 3, అరుణాచల్ ప్రదేశ్, మణిపుర్, మేఘాలయల్లో రెండేసి, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్, జమ్మూ కశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లో ఒక్కొక్కటి ఉన్నాయి.

**తొలి దశ వివరాలు**


నోటిఫికేషన్ తేదీ: మార్చి 20
నామినేషన్ల గడువు: మార్చి 27
నామినేషన్ల పరిశీలన: మార్చి 28
ఉపసంహరణకు ఆఖరు తేదీ: మార్చి 30
పోలింగ్ తేదీ: ఏప్రిల్ 19

కేంద్ర ఎన్నికల సంఘం ఏప్రిల్ 19న మొదలు జూన్ 1 వరకు మొత్తం 44 రోజులపాటు ఏడు దశల్లో దేశవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించనుంది. స్వతంత్ర భారతంలో 1951-52లో తొలి పార్లమెంటు ఎన్నికల తర్వాత అత్యంత సుదీర్ఘ కాలం సాగనున్నవి ఇవే.

# తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్

(మొదటి పేజీ తరువాయి..)

గవర్నర్‌గా రావడం విశేషం. తెలంగాణ తొలి గవర్నర్‌గా నరసింహన్ కొనసాగగా.. ఆ తర్వాత అదే రాష్ట్రానికి చెందిన తమిళిసై వ్యవహరించిన విషయం తెలిసిందే. నిజానికి, తమిళిసై రాజీనామా తర్వాత తెలంగాణకు కొత్త గవర్నర్‌ను నియమించాల్సి ఉంది. కానీ, లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జారండ్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఎన్నికలు ముగిసే వరకూ ఆయనే గవర్నర్‌గా కొనసాగే అవకాశం ఉంది. ఇక, ఇప్పటి వరకు కొనసాగిన తమిళిసై గతంలో తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు రాధాకృష్ణన్ కూడా అదే నేపథ్యం నుంచి వచ్చారు. బాల్యం నుంచే ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన రాధాకృష్ణన్.. గతంలో తమిళనాడు బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పని చేశారు. తమిళనాట పార్టీ బలోపేతానికి ప్రయత్నించారు. కమ్యూనిస్టుల అడ్డాగా పేరుగాంచిన కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి 1998లో తొలిసారిగా విజయం సాధించారు. మరుసటి ఏడాదే మళ్లీ జరిగిన 1999 ఎన్నికల్లోనూ రెండోసారీ విజయబావుటా ఎగరేశారు. 2014లో అన్నాడీఎంకే అభ్యర్థి, 2019లో సీపీఎం అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇటీవలి వరకూ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, కొంతకాలంపాటు కేరళ ఇన్‌చార్జిగానూ వ్యవహరించారు. కొబ్బరి, కొబ్బరి ఉత్పత్తులను ప్రోత్సహించే ఆల్ ఇండియ కాయిర్ బోర్డుకు అధ్యక్షుడిగానూ పని చేశారు. ఎన్డీఏ కూటమి నుంచి 2004లో డీఎంకే వైదొలగిన తర్వాత కూటమిలోకి అన్నాడీఎంకే రావడంలో కీలక పాత్ర పోషించారు. అప్పట్లో అన్నాడీఎంకే అధినేత్రి జయలలితతో పలుమార్లు సమావేశమై ఆమెను ఒప్పించారు. గత ఏడాది ఫిబ్రవరిలో ఆయనను జార ండ్ గవర్నర్‌గా నియమించారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తెలంగాణ గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు.



# నన్ను గెలిపిస్తే ఏపీలో 10లక్షల కోట్లు అప్పు తీరుస్తా

## ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్

కెరటం న్యూస్, అమరావతి :

ఏపీ ప్రభుత్వం చేసినా అప్పులన్నీ తీరుస్తానని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ హామీ ఇచ్చారు. తనను, తన పార్టీని గెలిపిస్తే రూ. 50 లక్షల కోట్లను తీసుకొచ్చి ఏపీ అప్పుగా ఉన్న రూ.10 లక్షల కోట్లను తీరుస్తానని పేర్కొన్నారు. రూ.5లక్షల కోట్లు అప్పుచేసినా జగన్ కావాలా? అధికారికంగా రూ. 5 లక్షల కోట్లను దానం చేసిన కేఏ పాల్ కావాలా? ఏపీ ప్రజలు తేల్చుకోవాలని కోరారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ మోదాని, అంబానీలను మిలినియర్లను చేసిందని, మోదీ వచ్చిన తరువాత వారు దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్నానని, ఎమ్మెల్యేగా కూడా ఎస్. శృంగావరపు కోట నుంచి పోటీ చేయాలని ఆలోచిస్తున్నానని తెలిపారు. నా అనుచరులు పిఠాపురం నుంచి పోటీ చేయాలని కోరుతున్నారని వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని గత పది సంవత్సరాలుగా కేంద్రాన్ని అడుగుతున్నానని, అది సాధించేంతరకు నిద్రపోనని అన్నారు.





## రాయల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

**కెరటం న్యూస్-నేలకొండపల్లి 19**

తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావుని మంగళవారం ఖమ్మంలోని వారి నివాసంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వీటు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగ చిన్న అరుణాచలం క్షేత్రాన్ని దర్శించిన భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి

**కెరటం న్యూస్ మార్చి 19 దుమ్ముగూడెం**

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నా అరుణాచలం నర్సాపురం అరుణాచలేశ్వర స్వామి ని భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి మంగళవారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణాన్ని తిరిగి సందర్శించి. స్వామి వారికి అభిషేక .అర్చన పూజలు జరిపారు ఈ సందర్భంగా ఆమెకు ఆలయ జ్ఞాపికను చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివ నాగ స్వామి అందజేశారు



### అచ్యుతాపురంలో ఆదివాసి సాంప్రదాయాలతో వైభవంగా

## ముత్యాలమ్మ జాతర మహోత్సవం

**కెరటం న్యూస్ మార్చి 19 దుమ్ముగూడెం**

దుమ్మగూడెం మండలం అచ్చుతాపురం గ్రామంలో ఆదివాసి గిరిజనుల సాంప్రదాయ పండుగ అయినా . ముత్యాలమ్మ జాతర మహోత్సవం వైభవంగా జరిగింది తరతరాల గా పూర్వికల నుండి కొనసాగుతున్న ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలతో మేళ తాళాలతో డప్పు వాద్యాలతో మహిళలు ప్రతి ఇంటి నుండి నీళ్ళ బిందెలతో ఊరు ఉమ్మడిగా ముత్యాలమ్మ చెట్టు వద్దకు వెళ్లి సంబరాలు జరిపారు కొబ్బరికాయలు కొట్టి పూజలు జరిపారు ఈ సందర్భంగా అనేకమంది దేవరబాలలు డప్పు దరువులకు లయబద్ధంగా నృత్యం చేశారు ఆదివాసుల జీవనస్థితిగతులు ఆచార్య వ్యవహారాలు లో భాగంగానే రాజ్యాంగపరమైన హక్కులు రిజర్వేషన్లు కల్పించబడ్డాయనీ క్రమక్రమంగా ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగైపోతున్న తరుణంలో ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాన్ని ఆదివాసి గిరిజనుడు పాటిస్తూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని ఆదివాసి సంక్షేమ పరిషత్. రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు ఈ ముత్యాలమ్మ జాతరలో పాల్గొన్న సందర్భంగా



వ్యాఖ్యానించారు ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను జాతరలను పండుగలను సమాజానికి తెలియపరిచేలా మీడియా రంగం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ వి ఎస్ పి మండల అధ్యక్షులు. కురసం. రవి. మెచ్చ. దుర్గారావు. కారం. ఏసుబాబు. సోయం. రవి గ్రామ పటేల్ పూజారి గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా

## వ్యాధులు దూరం : డాక్టర్ రేణుక రెడ్డి



**(కెరటం న్యూస్ మార్చి 19 దుమ్ముగూడెం)**

గ్రామ పరిసర ప్రాంతాలను ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే వ్యాధులను దూరం చేయవచ్చునని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేణుక రెడ్డి అన్నారు పర్ణశాల ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఉప ఆరోగ్య కేంద్రం చిన్నల్లబల్లి గ్రామంలో మంగళ వారం డాక్టర్ రేణుక రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు మురుగునీటి గుంటలు ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెందుతాయని గుంటలను పూడ్చివేయాలని చెత్తను వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడి వేయకుండా నిర్దేశించిన ప్రాంతంలోనే వేయాలని అన్నారు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తినా అందుబాటులో ఉన్న ఆరోగ్య సిబ్బందిని గాని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఇంటింటి సర్వే యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించారు హెల్త్ క్యాంపులో 62 మందిని పరీక్షించడగా ఆరుగురు సాధారణ జ్వరంతో , గర్భిణీ స్త్రీలు ఇద్దరు చిరు వ్యాధులతో ఉన్నట్లు గుర్తించారు, జలుబు దగ్గు నొప్పులు ఉన్నవారికి ఉచిత మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ యు ఓ హను మంతు హెచ్ వి శారద పి హెచ్ ఎన్ వెంకట నరస మ్మ హెచ్ ఏ నాగేశ్వరరావు , ఎంఎల్ హెచ్ పీ నలంద సబ్ సెంటర్ పరిది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## పర్ణశాల సీతారామచంద్రస్వామికి మాస కళ్యాణం

**కెరటం న్యూస్ మార్చి 19 దుమ్ముగూడెం**

పుణ్యక్షేత్రం పర్ణశాల సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా మంగళవారం మాస కల్యాణం నిర్వహించారు, ఉదయం 10:30 కు స్వామివారి కళ్యాణం ప్రారంభం కాగా కళ్యాణ క్రతువు విశ్వక్సేన పూజా పుణ్యాహవాచనం యోత్రధారణ, రక్షాబంధనం యజ్ఞోపవీత ధారణ మహా సంకల్ప మంగళాష్టకాలు మధుపర్కములు జిలకర బెల్లం సమర్పణ జరిపి మాంగల్య పూజ మాంగల్య ధారణ మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయం ముఖ్య అర్చకుడు కిరణ్ కుమార్ ఆచార్యులు, వెంకట్రామణాచార్యులు, ఆలయ ఇన్చార్జి ప్రసాద్, అనిల్ ,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు




## వ్యాపారులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

### ఎస్సై తోట నాగరాజు

**కెరటం న్యూస్-నేలకొండపల్లి 19**

నేలకొండపల్లి మండల కేంద్రంలోని వివిధ రకాల వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనను పాటించాలని అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నేలకొండపల్లి పట్టణ వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో వ్యాపారులు నగదును వెంట తీసుకెళ్లేటప్పుడు తప్పనిసరిగా రసీదును తీసుకురావాలన్నారు. ఆన్లైన్ లావాదేవీలు, సైబర్ నేరాలపై వారికి అవగాహన కల్పించారు. రసీదు లేకుండా పరిమితికి మించి నగదు తీసుకెళ్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. అనంతరం వ్యాపారస్తులంతా ఎస్సై నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో స్థానిక వ్యాపారులు దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, ఎర్రం నాగేశ్వరరావు, దోసపాటి అచ్యుతరామయ్య, దోసపాటి నాగేశ్వరరావు, మాటూరి సుబ్రహ్మణ్యం, మందడపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్‌యస్ ప్రవీణ్ కుమార్ చేరిక దళిత

# బహుజనులకు చారిత్రక అవసరం

➤ **బంకా మల్లయ్య బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా నాయకులు**

**కెరటం న్యూస్ ఖమ్మం**

దళిత బహుజనుల స్వాప్నికుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం అత్యంత శుభ పరిణామం ఆహ్వానించదగ్గ విషయం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళిత బహుజనులకు చారిత్రక అవసరం. పార్టీ ఏదైనా కానీ మూలాలు మరవని వ్యక్తి ఆర్ఎస్ ఆత్మగౌరవ విషయంలో కానీ రాజకీయ విధానపరమైనటువంటి విషయాల్లో గాని ఏమాత్రం జంకకుండా ఉన్నది ఉన్నట్లుగా కుండ బద్దల కొట్టి చెప్పే వ్యక్తి ప్రస్తుత రాజకీయాల్లో అవసరం. తాను ఐపీఎస్ ఆఫీసర్ గా ఉన్నప్పుడు దళిత బహుజన విద్యార్థినీ విద్యార్థులను విద్యారంగంలో ప్రోత్సహిస్తూ ఉన్నత చదువులను చదివించి ఉన్నతి ఉద్యోగాలు సాధించాలని ఆయన తపన స్వేరో సమస్థను ఏర్పాటు చేసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ప్రస్తుతం ఉద్యోగం పొందుతున్న వారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని ఎప్పటికీ మరువలేని సత్యం ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయపరంగా దేశ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బిజెపి మతతత్వ విధానాలు లౌకిక తత్వం మధ్య జరిగే పోరులో లౌకిక తత్వమే మా తత్వం. లో 0ప్ప కేంద్రంలో రానున్న ఎన్నికల్లో బిజెపి 400 స్థానాలు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ నాయకులు ప్రకటించడానికి బలంగా వ్యతిరేకించే నాయకుడే కాదు భవిష్యత్తులో దళిత బహుజనులు ఏకం చేసి బిజెపిపై పోరు సల్పుతామని ప్రకటించిన నాయకుడు ఆర్ఎస్.సీ ఏ ఏ ని సవరిస్తే దేశవ్యాప్తంగా మత కల్లోలం జరిగే ప్రమాదం ఉందని దీనిపై దళిత బహుజనులు అప్రమత్తంగా ఉండి త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక ప్రజాతంత్ర శక్తుల్ని ఏకం చేసి ఆ పార్టీపై యుద్ధంనకు సిద్ధంగా ఉండాలని మొదటినుండి పిలుపునిచ్చిన వ్యక్తి ఆర్ ఎస్. గతంలో అధికారంలో ఉండి అనేక పదవులు అనుభవించిన నాయకులు బీఆర్ఎస్ ను వీడు తున్న వారు ఒక ప్రక్క రాజకీయాలను అర్థం చేసుకొని పదవులను ఎర చూపినా దాని అంచుల్లో కి రానివ్వకుండా బీఆర్ఎస్ వైపు చూసే మేదావులు కొందరైతే ఎన్నికల ముందు సహజమే కావచ్చు కానీ ఆర్ యస్ లాంటి మేధావులు చేరిక చారిత్రక అవసరం.






## ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంతో పాలు పేరు కాలవలో పడి వ్యక్తి మృతి

**కెరటం న్యూస్ మార్చి 19 దుమ్ముగూడెం**

ద్విచక్ర వాహనం నడుపుతూ ప్రమాదవశాత్తు పాలు పేరు ఎడమ ప్రధాన కాలవలు వ్యక్తి పడి మరణించిన సంఘటన మండల పరిధి సుబ్బారావు పేట గ్రామంలో జరిగింది ఈ ఘటనకు సంబంధించి దుమ్ముగూడెం పోలీసులు అందించిన వివరాల ప్రకారం డి. కొత్తగూడెం గ్రామానికి చెందిన కారం తిరుపతి రావు,45 వ్యవసాయం చేస్తు జీవిస్తున్నాడు గత సంవత్సరం డాబా మెట్లు ఎక్కుతూ కిందపడి గాయాల పాలవడంతో ఆనాటి నుండి మూర్ఛ వ్యాధి వచ్చింది ఆనాటి నుండి.ఒంటరిగా తిరగవొద్దు అని వాహనాలు నడపవొద్దు అని డాక్టర్ సలహా ఇచ్చారు ఇవేవీ పట్టించుకోని తిరుపతిరావు త్రాగుడు కు బానిసై తరచూ ఇంట్లో వాళ్ళతో గొడవ పడడంతోపాటు స్కూటీ నీ నడుపుతున్నాడు ఈ క్రమంలో సోమవారం సాయంత్రం మద్యం సేవించి ఎవ్వరికీ చెప్పకుండా స్కూటీ నడుపుతూ సుబ్బారావు పేట లో వున్న తన అక్క దగ్గరకు స్కూటీ మీద వెళు తుండగా. మార్గమధ్యలో మూర్ఛ రావడం తో ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలయి పక్కనే వున్న తాలిపేరు కాలువలో పడిపోయాడు అతనిని రక్షించేందుకు చుట్టుపక్కల ఎవరు లేకపోవడంతో కాలలోన నీటిలో మునిగి మనం విడిచాడు మంగళవారం పొలం పనులకు వెళ్తున్న సుబ్బారావు పేట గ్రామస్తులు చూసి కుటుంబీకులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని తిరుపతిరావు మృతదేహంగ గుర్తించారు మృతుని భార్య మీనా పిర్యాదు పై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



### మధిరలో రాత్రి వేళ పోలీస్


## పర్యవేక్షణ లోపమా..

**మధిర విగ్నేశ్వర దేవాలయంలో రూ.50,000 నగదు చోరీ**

**మధిర లో సీసీ కెమెరాలు సరఫరా తొలగించి మరి దొంగతనం**

**పరిసర ప్రాంతాలలో ఉన్న పనిచేయని సీసీ కెమెరాలు**

**గత పది రోజుల వ్యవధిలో మూడు దొంగతనాలు**






**కెరటం న్యూస్ మధిర**

రోజురోజుకూ టెక్నాలజీ పెరుగుతున్న నేపథ్యంలో దొంగలు కూడా అప్‌డేట్ అవుతున్నారు. ఎక్కువగా కష్టపడకుండా స్మార్ట్‌గా దోచుకుని గప్ చుప్ అయిపోతున్నారు. సీసీటీవీ సరఫరా తొలగించి మరీ ప్రధాన రహదారిలో ఉన్న విగ్నేశ్వర దేవాలయంలో సుమారు రెండు నెలల నుంచి లెక్కించకుండా ఉన్న దేవాలయం ఉండిని పగలగొట్టి సుమారు 50 వేల రూపాయలు నగదు అపహరించుకుపోయారు. అదేవిధంగా గత పది రోజుల క్రితం ఒక్క రోజు లోనే నివాస గృహము ప్రధాన రహదారిలో ఉన్న మెడికల్ షాపులో దొంగతనాలు జరిగాయి అది మరవకముందే మరల దేవాలయంలో దొంగతనం జరగడం రాత్రిపూట పోలీసుల పర్యవేక్షణ లోపమా అని చుట్టుపక్కల నివాసగృహాలు వ్యాపార సముదాయాల వారు చర్చించుకోవడం గమనార్హం. మధిర పట్టణ పోలీస్ సిబ్బంది చేరుకొని దొంగతనం జరిగిన పరిసర ప్రాంతాలలోని చేతి గుర్తులను ఆనవాలను ఫోరెన్సిక్స్ అధికారులు సేకరించి త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలియజేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో ఆరుబయట నిద్రించేవారు వారి వారి నివాస గృహాలను భద్రంగా ఉంచుకోవాలని ఎటువంటి చిన్న శబ్దం వచ్చిన భయపడకుండా చుట్టుపక్కల వారిని కేకలు వేసి పిలవాలని వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని పోలీసు శాఖ వారికి తెలపాలని అన్నారు.

### పేద కుటుంబానికి ఆర్థిక సాయం

## అందించిన : ఎంఎల్ఏ రాందాస్ నాయక్

**కెరటం న్యూస్ వైరా**

పోలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తేజావత్ రవికుమార్(35)) ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గతవారం మరణించినారు, స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రామ్మూర్తి ద్వారా వారి కుటుంబానికి ఒక క్వింటా బియ్యము వితరణ చేసినారు, మరియు టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల



మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ చేసినారు, ఈ కార్యక్రమంలో పోలంపల్లి మాజీ సర్పంచ్ ధరావత్ బద్రు నాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి కళ్యాణ్, బీ, బద్రు రాందాస్, లక్ష్మణ్, జి నవీన్ ,రాంజీ, గోపాల్, వినోద్, వినాయక్ ,లక్ష్మణ్, నాయక్, ధోని , రామ్ సింగ్, ఠాకూర్, వీరన్న, మృతుని కుటుంబ సభ్యులు తేజావత్ లాల్ సింగ్, దళ్ సింగ్, ధనరాజ్ ,భాను, జ్యోతి, కౌసల్య, పాల్గొన్నారు

## రాయల నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానం



**కెరటం న్యూస్ ఖమ్మం**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వరరావు నీ ఆయన నివాసంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంట్టేముక్కల నాగేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల్దారి గోపి,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి,ఛాన్నిలా వెంకటేష్, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్,తిరుమలాయపాలెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భాజీ సత్య నారాయణ,పోలేపల్లి గ్రామ ఉప సర్పంచ్ గార్ల రాజేశేఖర్, కొండా మధు,ఎలక మనోహర్,గార్ల శ్రీను,కుమ్మరి ఉపేందర్,బత్తిని మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## రాయల నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన మహ్మాద్ జావిద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులైన రాయల నాగేశ్వర రావును అయన నివాసంలో ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ జావిద్ మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు కూడా కాంగ్రెస్ నేత మహ్మద్ జావేద్ ను శాలువాతో సత్కరించారు.



## కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ జాకీర్ హుస్సేన్

# నియామకం పట్ల హర్షం

**కెరటం న్యూస్ మధిర :**

ఈరోజు మధిర మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కో-ఆప్షన్ సభ్యుడిగా షేక్ జాకీర్ హుస్సేన్ గెలుపొందటంతో కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు.మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధిర మండలంలో కాంగ్రెస్ పార్టీ మొదటి గెలుపని, రాబోయే కాలంలో మధిర మండలం, పట్టణం అన్ని పదవుల్లో కాంగ్రెస్ పార్టీ విజయడంకా మోగిస్తుందని అన్నారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీ



పథకాలను అమలుచేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గంలో లింకు రోడ్లకు 350 కోట్ల రూపాయలు మంజూరు చేసి వెంటనే శంకుస్థాపనలు చేయడం జరిగింది అన్నారు. రాబోయే కాలంలో మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుటకు మల్లు భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత, ఆవుల తులసమ్మ, ఐలూరి రామ కోటమ్మ, చిలకపర్తి జయరాజు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు షేక్ బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు, పతేపరపు సంగయ్య, ఆవుల కిరణ్, కోట డేవిడ్, బుల్లెద్దు రాజేంద్ర ఐలూరి సత్యనారాయణరెడ్డి మైలవరపు చక్రి ,ఆదిమూలం శ్రీనివాసరావు మొదలవారు పాల్గొన్నారు

# జావేద్‌కు సముచిత స్థానం కల్పించాలి

➤ **డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు, ఆరోపణలు చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి ముమ్మందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు



గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.


# జావేద్‌కు సముచిత స్థానం కల్పించాలి

➤ **డిసిసి అధ్యక్షులకు విద్యార్థి యువజన నాయకులు వినతి**

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**

గత వారంలో ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో నగర కాంగ్రెస్ అధ్యక్షునిగా జిల్లాలో పార్టీ ని అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహమ్మద్ జావేద్ కు చోటు దక్కకపోవడం బాధాకరమని విద్యార్థి యువజన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై కాంగ్రెస్ గొంతుకగా జావేద్ తనదైన శైలిలో అధికార పార్టీపై విమర్శలు, ఆరోపణలు





చేస్తూ స్థానిక ఎమ్మెల్యే, అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించారని, కేసులు బెదిరింపులు లను సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్యలపై వెనక్కు తగ్గకుండా బలమైన కాంగ్రెస్ గొంతును వినిపించారని గుర్తు చేశారు. అలాంటి నికార్సైన నాయకులను పార్టీ గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ప్రతిపక్ష నాయకులపై బీఆర్ఎస్ చేసిన కుట్రలను సైతం ఎలా ఎదుర్కున్నారో జిల్లా అధ్యక్షునిగా మీకు తెలియంది కాదని అలాంటి కష్టాన్ని సైతం పంటి బిగువున పెట్టుకొని పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్ట నష్టాలు పడ్డారని తీరా పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టాన్ని గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. అసెంబ్లీ సీటు ఇస్తారేమో అని ఆశించిన తనకి ముమ్మందు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆశపెట్టి నామినేటెడ్ పదవుల్లోనూ ఆయన సేవలు గుర్తించకపోవడం దారుణమని అన్నారు. పార్టీలో ఎప్పటి నుండో పని చేస్తూ పార్టీకే కట్టుబడి ఉన్న నాయకులను గుర్తించి వారికి సరైన స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ యువజన విద్యార్థి నాయకుల తరపున తదుపరి కార్యాచరణకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.


# విజయవంతమైన ఈయు మహాసభలు

**21 తీర్మానాలను ఆమోదించిన మహాసభ**

**వివరాలను వెల్లడించిన ఆహ్వాన సంఘ నాయకులు**

**కెరటం న్యూస్ ఖమ్మం టౌన్**

ఆర్టిసి ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు ఈనెల 16, 17 తేదీలలో ఖమ్మంలో అత్యంత విజయవంతంగా జరిగాయని ఆహ్వాన సంఘ కోశాధికారి, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు, ఖమ్మం రీజియన్ కార్యదర్శి పి. రమేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 97 డిపోలు ఉండగా 95 డిపోల నుంచి రాష్ట్ర మహాసభకు ప్రాతినిథ్యం లభించిందని వారు తెలిపారు. మంగళవారం జరిగిన ఆహ్వాన సంఘ సమావేశం మహాసభల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా అప్పారావు, రమేష్ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆర్టిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జరిగిన చర్చలో 80 మంది పాల్గొన్నారని చర్చల అనంతరం పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేస్తూ అపాయింట్మెంట్ డేట్ ప్రకటించాలని తీర్మానించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణికుల సంఖ్య పెరగడంతో అందుకు అనుగుణంగా సిబ్బందిని, బస్సుల సంఖ్యను పెంచాలని, అన్ని విభాగాలకు సంబంధించి రిక్రూట్ మెంట్ చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. కొత్త బస్సులతో పాటు సిబ్బంది నియమాకం త్వరితగతిన జరపాలని లేకుంటే పెరిగిన ప్రయాణికుల సంఖ్య కారణంగా ఆర్టీసి కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మానసిక, శారీరక ఇబ్బందులతో అనారోగ్యం పాలవుతున్నారని ప్రభుత్వం సత్వరం దీనిపై చర్యలు తీసుకోవాలని తీర్మానించినట్లు అప్పారావు, రమేష్ లు తెలిపారు. ఫిట్మెంట్ విషయంలో, హెచ్ఎస్ఏ విషయంలో పునః పరిశీలన చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని స్పందించని పక్షంలో ఆందోళన తప్పదన్నారు. అన్నింటికి మించి ఆర్టిసి కార్మికులు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన అసోసియేషన్ల ద్వారా సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పించాలని మహాసభ తీర్మానించినట్లు తెలిపారు.

**హెచ్ఆర్ఏ ప్రకటనకు ఈయు ఖండన :**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి కార్మికుల హెచ్ఆర్ఏ విషయంలో తప్పుదారి పట్టిస్తుందని అప్పారావు, రమేష్ లు ఆరోపించారు. జీవో నెం.53



ప్రకారం హెచ్ఎస్ఏను సవరించినట్లు ప్రభుత్వం చెబుతుందని కానీ 53 జీవో ప్రతిపాదన నాడు ఫిట్మెంట్ వ్యవహారం చర్చకు రాలేదన్నారు. 2017 వేతన సవరణ జరిగినప్పుడు హెచ్ఎస్ఏ విషయంలో పెరిగిన వేతనాల ప్రకారం నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం, యాజమాన్యం కలిసి కార్మికులను తప్పుదారి పట్టిస్తున్నాయని వారు తెలిపారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం డిపో కార్యదర్శి బుచ్చిబాబు, పలువురు ఆహ్వాన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ సమస్యలపై విచారణ కమిటీని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్

**కెరటం న్యూస్ కొత్తగూడెం**

మెడికల్ కాలేజీలో విద్యార్థులు హాస్టల్లో కనీస సౌకర్యాలు లేవని,హాస్టల్ ఫుడ్ నాణ్యత లేదని,త్రాగునీరు సక్రమంగా అందించడం లేదని, మెస్ చార్జీలు వసూలు చేస్తున్నారని, అధిక బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని, ప్రిన్సిపల్, అసిస్టెంట్లు క్రమశిక్షణ నెపంతో రాత్రులు హాస్టల్ క్యాంపస్ లోకి ప్రవేశించి, వీడియోలు రికార్డ్ చేస్తూ బెదిరిస్తూ విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు క్రీడలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి కూడా అనుమతించడం లేదని భద్రాద్రి కొత్తగూడెం లోని మెడికల్ కాలేజీ ఎదుట, కలెక్టరేట్ ఎదుట వైద్య కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు సోమవారం ధర్నా చేశారు. దీనికి సంబంధించి ఎస్. ప్రసూన రాణి జడ్పీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షతన విచారణ కమిటీని జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో యు. శ్రీనివాసరావు చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ మరియు కే. సూర్యనారాయణ జిల్లా ఉద్యానవన అధికారి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ పై ఆరోపణలపై విచారణ జరిపి మార్చ్ 22 సాయంత్రం ఐదు గంటల లోపు నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదేశించారు.





## తండ్రిని సన్మానించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమించబడిన రాయల నాగేశ్వరరావు ని ఆయన తండ్రి రాయల వెంకటేశ్వరరావు అభినందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు తన తండ్రిని శాలువా తో సన్మానించారు.

# గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలి

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**



గత ప్రభుత్వ వైఖరిని పసిగట్టి తీవ్రంగా వ్యతి రేకించిన కులం గౌడ కులమని అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో అన్ని గ్రామాల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంచుకున్నామని కానీ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గౌడ్స్ కి కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా గత ప్రభుత్వంలాగే గౌడ కులస్తులకు అన్యాయం చేయాలని చూస్తున్నదని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని కల్లు గీత కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు మతాలకు పెద్దపీట వేస్తూ గౌడ కులస్తుల్ని చులకనగా చూడటం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించిన వారిలో గౌడ కులస్తులు ముందున్నారని ఇప్పటికైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్లు నిధులు కేటాయించడంతో పాటు కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేసి జిల్లాకు ఒక డైరెక్టర్ ఇవ్వాలని వారు కోరారు.

# గుడుంబా, గుడుంబా పానకం పట్టివేత

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**

మంగళవారం రోజు గార్ల మండల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి రాబోయే లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ లో భాగంగా పెద్ద కిష్టాపురం పంచాయతీలోని అంజనాపురం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా భానోత్ సాలి అనే మహిళ తన ఇంట్లో ఆరు లీటర్ల నాటు సారాయి 100 లీటర్ల బెల్లం పానకం కలిగి ఉండగా పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి సదరు మహిళపై కేసు నమోదు చేయడం జరిగిందని, అలాగే మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులో గాని ఇంట్లో గాని అక్రమంగా మద్యం గాని నాటు సారాయి గుడుంబా కలిగి ఉన్నట్లయితే వారిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ గార్ల ఎస్ఐ జీనత్ కుమార్ హెచ్చరించారు...

## తలసేమియా వ్యాధి బాలుడి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం కోసం తల్లిదండ్రుల ఎదురుచూపు

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి**



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం మద్దివంచ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండా నివాసి ధరావత్ బాబురావు, సురేకా దంపతుల కుమారుడు అన్వేష్ ఐదు సంవత్సరాలు. పుట్టినప్పటినుంచి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాలుడిని హైదరాబాదులోని నిలోఫర్ ,నిమ్స్ అనేక హాస్పిటల్ లో వైద్యం చేయించినప్పటికీ నయం కాకపోవడంతో ప్రతినెల రక్తం మార్పిడికి 5000 రూపాయలు ఖర్చు చేసుకుంటూ ప్రస్తుతం వైద్యం చేయిస్తున్నారు . డాక్టర్ల సలహా మేరకు బెంగుళూరు లోని సునీత మల్టీస్పెషాలిటీ బోన్ మారీడ్ హాస్పిటల్ లో వైద్య నిపుణులకు చూపించగా ఆపరేషన్ చేస్తే వ్యాధి నయమవుతుందని, వైద్యం చేయడానికి 30 లక్షల రూపాయలు ఖర్చవుతుందని తలసేమియా ప్రాణాపాయం నుండి ఉపశమనం కలుగుతుందని వైద్య నిపుణులు అన్నారని, ఇల్లు అమ్మి ఇప్పటివరకు ఐదు లక్షల వరకు ఖర్చుపెట్టి వైద్యం చేయించానని ప్రస్తుతం నేను ఆర్థికంగా వెనుకబడి ఉన్నా అంత డబ్బు లేనందు వల్ల దాతల కోసం ఎదురు చూస్తున్నట్లు దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం చేస్తే నా బిడ్డ ప్రాణాలు దక్కుతాయని అన్వేష్ తల్లిదండ్రులు ధారావత్ బాబురావు, సురేఖ దంపతులు తమ కుమారుడి ప్రాణాలు కాపాడాలి దాతలు వేడుకుంటున్నారు, ఈ ఫోన్ ఫే నెంబర్: 7702009738 దాతలు తమకు తోచినంత సహాయం చేయాలని కోరుతున్నారు...

# మోడీవన్నీ చిల్లర రాజకీయాలు

**గల్లీ లీడర్లా వ్యవహరిస్తున్నారు**

**కవితపై ఆరోపణలను ఖండించిన గొంగిడి సునీత**

**కెరటం న్యూస్ హైదరాబాద్,మార్చి19)**



ప్రధాని దేశ నాయకుడిగా కాకుండా గల్లీ నేతగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేత గొంగిడి సునీత అన్నారు. ఎలాంటి సాక్షాధారాలు లేకుండా ఎమమెల్సీ కవితపై నింద వేయడం సరికాదని సూచించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం గొంగిడి సునీత మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. దేశాన్ని దోచుకున్నోళ్లకు చేయూత నిచ్చిందే మోదీ అని గొంగిడి సునీత అన్నారు. రాష్టాల్లో ప్రభుత్వాలను కూల్చడం మోదీకి అలవాటు అని విమర్శించారు. వందల ప్రాణాలను బలి తీసుకున్న మోదీకి కవితను జైలుకు పంపించడం చిన్న విషయమని అన్నారు. వ్యతిరేకించిన వారిని ఇబ్బంది పెట్టడమే మోదీ నైజమని ఆరోపించారు. బీజేపీలో చేరిన వారు పవిత్రులైపోతున్నారని అన్నారు. ప్రాంతీయ పార్టీలను కబలించే కుట్ర జరుగుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ వచ్చే ముందు ఈడీ, సీబీఐ వస్తాయని విమర్శించారు. మోదీ పాలన దేశం భ్రష్టు పట్టిందని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కవితపై పెట్టిన కేసు మోదీ కేసు అని గొంగిడి సునీత విమర్శించారు. మహిళలను ఉద్యమం వైపు మళ్లించింది కవితే అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కవితది ప్రత్యేక స్థానమని స్పష్టం చేశారు.